ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
Evening 6PM

సంపుటి (Volume): 1 ✦ సంచిక (Issue): 96 ✦ Published From: నంద్యాల (Nandyal) ✦ పేజీలు 2 ✦ https:www.prajarepublic.com ✦ వెల - 1/-
ఆదివారం 10 నవంబర్ 2024
RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

# ఐఏఎస్ లకు వార్నింగ్ ఇస్తే సుమోటోగా కేసులు: పవన్ హెచ్చరిక

## తమది మంచి ప్రభుత్వమే కానీ.. మెతక ప్రభుత్వం కాదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.



**గుంటూరు, నవంబర్, 10 (రిపబ్లిక్ న్యూస్):** తమది మంచి ప్రభుత్వమే కానీ.. మెతక ప్రభుత్వం కాదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్లతో పాటు అధికారులకు వార్నింగ్ ఇస్తే సుమోటోగా కేసులు పెడతామని హెచ్చరించారు. గుంటూరులో నిర్వహించిన అటవీశాఖ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైకాపా అధ్యక్షుడు జగన్పై, ఆ పార్టీ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అడిగితే భద్రత కల్పిస్తామని చెప్పారు. ఇరవై ఏళ్ల అధికారంలో ఉంటామంటూ అధికారులను ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకున్నారని.. ఘోరమైన తప్పిదాలు చేయించారని జగన్ను ఉద్దేశించి పవన్ అన్నారు. "మాజీ సీఎం అయినా ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. మీకు బాధ్యత ఉండాలి. సప్త సముద్రాలు అవతల ఉన్నా పట్టుకొస్తామని తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడిని, రిటైర్ అయినా వదలబోమని డీజీపీని ఉద్దేశించి అన్నారు. అధికారులు తమ కర్తవ్యాలను నిర్వర్తిస్తున్నారు. మీరు బెదిరిస్తే ఎవరూ బెదిరిపోరు. అధికారులపై చిన్న గాటు పడినా చూస్తూ ఊరుకోం.. వారిపై చిన్న ఈగ వాలినా మీరే బాధ్యత వహించాలి. ప్రజాస్వామ్యాన్ని బలంగా తీసుకెళ్లాల్సిన నాయకులు.. ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఎలా?" అని నిలదీశారు. అటవీ శాఖకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని పవన్కల్యాణ్ తెలిపారు. అడవుల రక్షణకు అటవీ అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని చెప్పారు. "అటవీశాఖ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరిచిపోకూడదు. వివిధ వర్గాల నుంచి అటవీశాఖకు రూ.5కోట్ల విరాళం సేకరించి ఇస్తా. భవిష్యత్తులో అటవీ అమరులకు స్తూపాలు నిర్మించి నివాళులర్పిద్దాం. స్మగ్లర్ల నుంచి అడవుల రక్షణకు ఎలాంటి సహాయమైనా అందిస్తాం. అటవీశాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. విధులు నిర్వహిస్తూ 23 మంది ప్రాణాలు కోల్పోయారు. అమరుల స్మరణకు ఫారెస్ట్ ఆఫీస్ బ్లాక్ కు వారి పేర్లు పెట్టాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు. మహిళా భద్రత విషయంలో సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని పవన్ చెప్పారు.

# కురుమూర్తి స్వామి దయతోనే సీఎం అయ్యాను: రేవంత్రెడ్డి

## సీఎం రేవంత్రెడ్డి మహబూబ్నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్లో పర్యటించారు.



**చిన్న చింతకుంట, నవంబర్, 10 (రిపబ్లిక్ న్యూస్):** పాలమూరు బిడ్డకు సీఎం అయ్యే అవకాశం వచ్చిందంటే కురుమూర్తి స్వామి దయే అని సీఎం రేవంత్రెడ్డి చెప్పారు. మహబూబ్నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ లో కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల తిరుపతిగా కురుమూర్తిస్వామిని కొలుస్తారని చెప్పారు. ఇక్కడ దర్శించుకుంటే తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నట్లేనని చెప్పారు. "ఇప్పటికీ కురుమూర్తి స్వామి ఆలయంలో మౌలిక సదుపాయాలు లేవు. అందుకే రూ.110 కోట్లతో ఘాట్రోడ్డు కారిడార్ నిర్మిస్తున్నాం. ఆలయానికి ఏం కావాలో కలెక్టర్ నివేదిక ఇస్తే నిధులు ఇస్తాం.దేశంలో ఏ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలోనైనా పాలమూరు ప్రజల కృషి ఉంది. మన రాష్ట్రంలో మాత్రం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు పూర్తి కాలేదు. కేసీఆర్ హయాంలో పాలమూరుకు పరిశ్రమలు, ప్రాజెక్టులు రాలేదు. ఇక్కడ ఇంకా వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. జిల్లాలో పచ్చని పంటలు పండాలి. మక్తల్, నారాయణపేట్, కొడంగల్ ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. పాలమూరు అభివృద్ధిని కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారు. ఇక్కడి బిడ్డనై ఉండి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు క్షమించరు. పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు సార్లు సీఎం అయ్యారు. 12 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఒక సీఎంను ఈ ప్రాంతం ఇచ్చింది. పాలమూరు రుణం తీర్చుకుంటాం. యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేలా చూస్తాం. గ్రామగ్రామానికి, తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత నాది. విద్య, వైద్యం, ఉపాధి కోసం నిరంతర కృషి చేస్తాం" అని రేవంత్రెడ్డి తెలిపారు.అంతకు ముందు కురుమూర్తి ఆలయ సమీపంలోని ఘాట్ రోడ్డు కారిడార్ నిర్మాణానికి సీఎం రేవంత్రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కురుమూర్తి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఆయనకు లాంఛనంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం రేవంత్రెడ్డికి అర్చకులు వేదాశీర్వచనాలిచ్చారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఇతర నేతలు పాల్గొన్నారు.

# కార్లు తరలిస్తున్న కంటైనర్లో మంటలు.. హైవేపై ట్రాఫిక్ జామ్

## సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బైపాస్ రోడ్డులో భారీ అగ్నిప్రమాదం జరిగింది. కార్లు తరలిస్తున్న కంటైనర్లో మంటలు చెలరేగాయి.

**జహీరాబాద్, నవంబర్, 10 (రిపబ్లిక్ న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బైపాస్ రోడ్డులో భారీ అగ్నిప్రమాదం జరిగింది. కార్లు తరలిస్తున్న కంటైనర్లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. దీంతో 8 కార్లు దగ్ధమయ్యాయి. ముంబయి నుంచి హైదరాబాద్కు కార్లు రవాణా చేస్తుండగా రంజోల్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. జహీరాబాద్ అగ్నిమాపక సిబ్బంది సహా మహీంద్రా అండ్ మహీంద్రా కర్మాగార అగ్నిమాపక శకటం మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా అదుపులోకి రాలేదు. దీంతో



హైదరాబాద్-ముంబయి మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.

# కోలుకోలేని విధ్వంసం సృష్టించి విజయోత్సవాలా?: కేటీఆర్

## కోలుకోలేని విధ్వంసం సృష్టించి విజయోత్సవాలు చేసుకుంటున్నారా అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు.



**హైదరాబాద్, నవంబర్, 10 (రిపబ్లిక్ న్యూస్):** కోలుకోలేని విధ్వంసం సృష్టించి విజయోత్సవాలు చేసుకుంటున్నారా అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఎనుముల వారి ఏడాది ఏలికలో.. ప్రజల బతుకు చీలికలు, పీలికలే అని ఎద్దేవా చేశారు. ఇది విజయోత్సవం కాదు.. కుంభకోణాల మేళా అని విమర్శించారు. "జరపాల్సింది విజయోత్సవాలు కాదు.. ప్రజావంచన వారోత్సవాలు. మూసీలో రూ. లక్షన్నర కోట్ల మూటల వేట. కొడంగల్ లిఫ్టు ఇరిగేషన్లో రూ. వేల కోట్ల కాసుల వేట. బావమరిదికి అమృత్ టెండర్లు, మంత్రుల కుమారులకు రూ.వేల కోట్ల కాంట్రాక్టులు. సీఎం, మంత్రులు చేసుకోవాల్సింది విజయోత్సవాలు కాదు.. కరప్షన్ కార్నివాల్. పరిపాలనా వైఫల్యాలకు కేరాఫ్ కాంగ్రెస్ సర్కార్. సంక్షోభం తప్ప సంతోషం లేని పాలనకు చిరునామా రేవంత్ సర్కార్. ఏ ముఖం పెట్టుకొని విజయోత్సవాలు నిర్వహిస్తారు. పేదల ఇళ్లు కూల్చి రోడ్డున పడేసిన కాంగ్రెస్ సర్కార్కు అసలు మనసే లేదు" అని కేటీఆర్ విమర్శించారు.

# సామాజిక మాధ్యమాలపై కేసుల్లో తొలి ముద్దాయిగా జగన్ ను చేర్చాలి: జీవీ

## ఏపీలో ఐదేళ్లపాటు శాంతిభద్రతలను రౌడీ మూకల చేతుల్లో వైకాపా అధినేత జగన్ పెట్టారని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.




**అమరావతి, నవంబర్, 10 (రిపబ్లిక్ న్యూస్) :** ఏపీలో ఐదేళ్ల పాటు శాంతిభద్రతలను రౌడీ మూకల చేతుల్లో వైకాపా అధినేత జగన్ పెట్టారని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆరోపించారు. కేసుల నుంచి తప్పించుకోవడానికే జగన్ మేకపోతు గాంభీర్యాలు ప్రదర్శిస్తున్నారని ఎక్స్ వేదికగా విమర్శించారు. సోషల్ మీడియాలో విషం నింపి ఒకతరం భవిష్యత్తు నాశనం చేశారని మండిపడ్డారు. సొంత తల్లి, చెల్లిపై తప్పుడు పోస్టులు పెట్టించిన హీన మనస్తత్వం గల వ్యక్తి అని ఎద్దేవా చేశారు. సామాజిక మాధ్యమాలపై కేసుల్లో తొలి ముద్దాయిగా జగన్ను చేర్చాలన్నారు. ఆయన చేసిన విద్వేషపు వ్యాఖ్యలు, పోస్టులపై కేసులు పెట్టాలన్నారు. పేదల ఇళ్లు, జగనన్న కాలనీల పేరిట దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలంటూ.. ఏపీ వ్యాప్తంగా 104 వాహన సిబ్బంది ధర్నా

## ఏపీలోని పలు జిల్లాల్లో 104 వాహన సిబ్బంది ధర్నా చేపట్టారు.




**విజయవాడ, నవంబర్, 10 (రిపబ్లిక్ న్యూస్):** సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీలోని పలు జిల్లాల్లో 104 వాహన సిబ్బంది ధర్నా చేపట్టారు. అనంతపురం, విజయవాడ, గుంటూరు, అల్లూరి జిల్లా పాడేరులోని పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. **అల్లూరి జిల్లా వ్యాప్తంగా..** పాడేరు ఐటీడీఏ ఎదుట 104 వాహన సిబ్బంది ఆందోళన చేశారు. బకాయి వేతనాలు చెల్లించాలని, థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేయాలని, పీహెచ్సీలను విలీనం చేయాలని, జీతాలు పెంచాలనే డిమాండ్లతో నిరసన తెలిపారు. నిరంతరాయంగా రోగులకు వైద్య సేవలు అందిస్తూ.. అరకొర జీతాలతో నెట్టుకొస్తున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను పూర్తిస్థాయి ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. **ఉద్యోగ భద్రత కల్పించాలంటూ..** ఉద్యోగ భద్రత కల్పించాలంటూ అనంతపురంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద 104 ఉద్యోగులు ధర్నా చేపట్టారు. 15 ఏళ్లుగా 104లో విధులు నిర్వహిస్తున్న వేతనాలు సకాలంలో చెల్లించటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ సంస్థలు కాకుండా ప్రభుత్వమే 104 ఉద్యోగుల నిర్వహణ చూడాలని కోరారు. బకాయి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# తెలంగాణలో గ్రూప్-3 పరీక్షల హాల్ టికెట్లు విడుదల

## తెలంగాణలో గ్రూప్-3 పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను టీజీపీఎస్సీ విడుదల చేసింది.




**హైదరాబాద్, నవంబర్, 10 (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణలో గ్రూప్-3 పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను టీజీపీఎస్సీ విడుదల చేసింది. ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నెల 17న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1 పరీక్ష జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. 18న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 పరీక్ష ఉండనుంది. ఈ పోస్టులకు 5.36 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం జరిగే పరీక్షలకు 9.30 తర్వాత, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2.30 అనంతరం పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని ఇటీవల టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. అభ్యర్థులు వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకున్న హాల్టికెట్ కాపీని భద్రంగా పెట్టుకోవాలని, తొలిరోజు పేపర్-1 పరీక్షకు హాజరైన హాల్ టికెట్ను మిగతా పరీక్షలకు ఉపయోగించాలని పేర్కొంది. ప్రశ్నపత్రాలు, హాల్ టికెట్లను నియామక ప్రక్రియ ముగిసేవరకు భద్రంగా పెట్టుకోవాలని సూచించింది.

# ఆందోళన చెందవద్దు.. సర్వే చేసిన సమాచారం అంతా గోప్యంగా ఉంటుంది: మంత్రి పొన్నం

## సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణలో చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



**హుస్నాబాద్, నవంబర్, 10 (రిపబ్లిక్ న్యూస్):** సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణలో చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సిద్దిపేటలోని హుస్నాబాద్ సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. 87 వేల మంది ఎన్యుమరేటర్లతో ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. దీని వల్ల సంక్షేమ పథకాల్లో కోత ఉండదని, ఆందోళన చెందవద్దని చెప్పారు. సమాచారం అంతా గోప్యంగా ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్లో కొన్నిచోట్ల సర్వేకు ఇబ్బందులు కలిగిస్తున్నారని.. ఇది సరికాదని చెప్పారు. ఇందులో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పొన్నం ప్రభాకర్ కోరారు.

# నార్కట్ పల్లి - అద్దంకి రహదారిపై రైతుల నిరసన.. కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

## జిల్లాలోని వేములపల్లి వద్ద నార్కట్పల్లి-అద్దంకి ప్రధాన రహదారిపై రైతులు ఆందోళన చేపట్టారు.



**నల్గొండ, నవంబర్, 10 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని వేములపల్లి వద్ద నార్కట్పల్లి-అద్దంకి ప్రధాన రహదారిపై రైతులు ఆందోళ.న చేపట్టారు. ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. ఓ రైతు రోడ్డుపై పడుకొని ఆందోళన చేశాడు. అన్నదాతల నిరసనలతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. మిల్లర్లు సిండికేట్గా ఏర్పడి ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ వారు ఆరోపించారు. వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com


## చరిత్రలో నేటి ప్రత్యేకత

- అటవీ అమరవీరుల సంస్మరణ దినం
- 1483 : క్రైస్తవ మత సంస్కరణోద్యమ నిర్మాత మార్టిన్‌లూథర్ జననం (మ.1546).(చిత్రంలో)
- 1798 : తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ జననం (మ.1884).
- 1848 : బ్రిటిష్ పరిపాలనలో తొలినాటి భారత రాజకీయ నాయకులలో ఒకరైన సురేంద్రనాథ్ బెనర్జీ జననం (మ.1925).
- 1938 : రిపబ్లిక్ ఆఫ్ టర్కీ వ్యవస్థాపకుడు, ఉద్యమకారుడుముస్తఫాకమాల్‌అతాతుర్క్ మరణం (జ.1881).
- 1949 : మానవతావాది, కవి ఏటుకూరి వెంకట నరసయ్య మరణం (జ.1911).
- 1979 : స్వాతంత్ర్య పోరాట యోధుడు, మాజీ న్యాయ, దేవాదాయ మరియు రెవిన్యూ శాఖామంత్రి తెన్నేటి విశ్వనాధం మరణం (జ. 1895).
- 1998 : ప్రముఖ తెలుగు నృత్యకారిణి ఛోడ సంధ్య జననం.
- 1993 : సాహితీకారుడు రావిశాస్త్రి మరణం.(జ.1922)


మార్టిన్‌లూథర్


ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్


ముస్తఫాకమాల్‌అతాతుర్క్


వెంకట నరసయ్య



తెన్నేటి విశ్వనాధం


ఛోడ సంధ్య


రావిశాస్త్రి

రిపబ్లిక్ స్పోర్ట్స్
SPORTS

## కోహ్లితో బ్యాటింగ్ చేయాలనుంది.. నవీనుల్ హక్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఐపీఎల్ మెగా వేలంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఏ జట్టు ఎవరిని తీసుకుంటుందనేది ఉత్కంఠ రేపుతోంది. ఆ జాబితాలో అఫ్గాన్ పేసర్ కూడా ఉన్నాడు.



భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి, అఫ్గానిస్థాన్ బౌలర్ నవీనుల్ హక్ మధ్య జరిగిన వాగ్వాదం ఐపీఎల్లో అత్యంత వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. ముంబయితో జరిగిన మ్యాచ్లో విరాట్ తక్కువ స్కోరుకే ఔటైనప్పుడు నవీనుల్ హక్ 'మ్యాంగో' పోస్టు పెట్టాడు. అది కూడా విరాట్ అభిమానుల్లో ఆగ్రహం తెప్పించింది. అయితే, గత వన్డే ప్రపంచ కప్ సమయంలో వారిద్దరూ కలిసి మాట్లాడుకుంటున్న వీడియోలు వైరల్ గా మారాయి. తమ మధ్య జరిగిన ఘటనకు అక్కడితో పుల్స్టాప్ పెట్టినట్టైంది. ఇప్పుడు మరోసారి నవీనుల్ హక్ వార్తల్లో నిలిచాడు. లఖ్నవూ రిటైన్ జాబితాలో అతడికి చోటు దక్కలేదు. దీంతో మెగా వేలంలో తన పేరును నమోదు చేసుకున్నాడు.ఒకవేళ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తీసుకుంటే.. వెళ్తావా? లేదా? అనే ప్రశ్నలు నవీనుల్ హక్కు ఎదురయ్యాయి. కోహ్లితో బ్యాటింగ్ లేదా బౌలింగ్ చేయాలనుందా? అనే ప్రశ్నకూ సమాధానం ఇచ్చాడు. "నేను కోహ్లికి బౌలింగ్ చేశా. ఇక అతడితో కలిసి బ్యాటింగ్ చేయడాన్ని ఎంచుకుంటా" అని వెల్లడించాడు. దీంతో కోహ్లితో తనకెలాంటి సమస్యలు లేవని చెప్పకనే చెప్పాడు. మరి ఆర్సీబీ నవీనుల్ హక్కు వేలంలో తీసుకుంటుందో ? లేదో చూడాలి. నవంబర్ 24, 25 తేదీల్లో మెగా వేలం జరగనుంది. అఫ్గానిస్థాన్కు చెందిన 29 మంది ప్లేయర్లు మెగా వేలంలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

## 'థ్యాంక్యూ చిరంజీవి గారు'..: కిరణ్ అబ్బవరం పోస్ట్

విజయాన్ని అందుకున్నారు నటుడు కివిజయాన్ని అందుకున్నారు నటుడు కిరణ్ అబ్బవరం తాజాగా ఈ చిత్రబృందాన్ని అగ్రకథానాయకుడు చిరంజీవి మెచ్చుకున్నారు.రణ్ అబ్బవరం తాజాగా ఈ చిత్రబృందాన్ని అగ్రకథానాయకుడు చిరంజీవి మెచ్చుకున్నారు.




విజయాన్ని అందుకున్నారు నటుడు కిరణ్ అబ్బవరం ఫాంటసీ థ్రిల్లర్గా తెరకెక్కిన ఈ సినిమా దీపావళి కానుకగా విడుదలై ఘన విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి ) ఈ చిత్రబృందాన్ని మెచ్చుకున్నారు. ఆదివారం తన నివాసంలో వారిని ప్రత్యేకంగా కలిశారు. సుజీత్, సందీప్ మేకింగ్ స్టైల్, నటీనటులను ప్రశంసించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కిరణ్ అబ్బవరం తాజాగా ఎక్స్ వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేశారు. "బాస్ నుంచి ప్రశంసలు. దాదాపు గంటపాటు మాకోసం సమయాన్ని కేటాయించి.. ఎన్నో గొప్ప విషయాలు పంచుకున్నందుకు థ్యాంక్యూ చిరంజీవి గారు. ఈ భేటీని ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటా. మిమ్మల్ని కలిసిన ప్రతిసారీ నాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుంది" అని పేర్కొన్నారు. వాసుదేవ్ అనే వ్యక్తి ప్రయాణాన్ని తెలియజేసే విధంగా 'క' చిత్రాన్ని రూపొందించారు. 1970 బ్యాక్రాప్లో తెరకెక్కించారు. సుజీత్, సందీప్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. తన్వీ రామ్ హీరోయిన్. కిరణ్ అబ్బవరం నటించిన తొలి పాన్ ఇండియా మూవీ ఇదే. ఈ సినిమా తమకు నచ్చిందని.. క్లైమాక్స్ను అస్సలు ఊహించలేకపోయానని బన్నీ వాస్ తెలిపారు. అల్లు అరవింద్, దిల్ రాజుతోపాటు పలువురు సినీ ప్రముఖులు విజయం పట్ల అభినందనలు తెలిపారు.


రిపబ్లిక్ సినిమా
CINEMA

## వేడుకగా కిదాంబి శ్రీకాంత్ ~ శ్రావ్య వర్మ వివాహం

భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్రప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ మేనకోడలు, టాలీవుడ్ స్టార్ స్టైలిస్ట్ శ్రావ్య వర్మ వివాహం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ వేడుకలో సినీ తారలు సందడి చేశారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి.



బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్, ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ మేనకోడలు శ్రావ్య వర్మ వివాహం వేడుకగా జరిగింది.



## ఆరోగ్యం

## అలోవెరా చెట్టుని ఇంట్లో పెంచుతున్నారా.. అయితే కష్టమే...

మన ఇంటిని అందంగా మార్చడంలో చెట్లు కూడా కీ రోల్ పోషిస్తాయి. అందుకే, చాలా మంది అనేక రకాల చెట్లని తీసుకొచ్చి పెంచుతుంటారు. అయితే, అలా పెంచే అన్నీ మొక్కలు ఇంటికి అంత మంచివి కావు. వీటిలో కొన్ని అందరి ఇళ్ళలో ఉన్నప్పటికీ వాటి వల్ల నష్టాలే ఉంటాయని చెబుతున్నారు. ఆ చెట్లు ఏంటో తెలుసుకోండి.








### గన్నేరు..




ఈ చెట్టు కూడా ఇంట్లో పెంచడం మంచిది కాదని అంటారు. కానీ, ఈ చెట్టుకి పూచే పూలు అందంగా ఉండడం వల్ల వీటిని పెంచుతుంటారు. ఈ పూలని కొంతమంది పూజల్లో కూడా పెడతారు. అయితే, ఈ చెట్టు ఆకుల్లో ఉండే రసాయనాలు ఆరోగ్యానికి అస్సలు మంచివి కాదని చెబుతున్నారు ఎక్స్‌పర్ట్స్.

### కాక్టస్..



ఈ చెట్టు చూడ్డానికి షో పీస్‌లా ఉంటుంది. ఇది ముళ్ళ చెట్టు. అయితే, చూడ్డానికి కాస్తా డిఫరెంట్‌గా కనిపించే ఈ చెట్టుని ఇంట్లో పెంచడం అంత మంచిది కాదని చెబుతున్నారు. కాబట్టి, వీటిని పెంచకపోవడమే మంచిది.

### పీస్ లిల్లీ..



ఇది చూడ్డానికి చాలా బాగుండే చెట్టు. వీటికి పూచే పూలు కూడా తెల్లగా అందంగా ఉంటాయి. అయితే, దీనిని ఇంట్లో పెంచడం అంత మంచిది కాదని చెబుతున్నారు నిపుణులు. ఈ చెట్ల కారణంగా స్కిన్, మౌత్ ఇరిటేషన్ వంటి సమస్యలు వస్తాయి. దీని నుంచి వచ్చే గాలి పీల్చడం వల్ల బ్రీథింగ్ సమస్యలు, మాట్లాడలేకపోవడం వంటివి జరుగుతాయని చెబుతున్నారు. అందుకే, ఈ చెట్లు పెంచకూడదని చెబుతున్నారు.

### అలోవెరా..



ఈ చెట్టుని దాదాపు అందరూ ఇల్లలో పెంచుతారు. దీని వల్ల కలిగే లాభాలతో దీనిని ఇంట్లోనే పెంచేందుకు ట్రై చేస్తారు. కానీ, ఈ చెట్లు ఇంట్లోని పెంపుడు జంతువులకి అంత మంచిది కాదు. వీటి వల్ల వాటికి చాలా సమస్యలొచ్చే అవకాశం ఉంది. ఈ చెట్టుని పెంచడం వల్ల కుక్కల డైజెస్టివ్ సిస్టమ్ పాడయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి, వీటిని పెంచకపోవడమే మంచిది.